# మీటర్ మిస్టర్ సుబ్రావ్!



## ఎమ్వీయల్

"మిస్టర్ సుబ్రావని మా ఆఫీసులో ఎల్డీసి.

నిన్ననే ఖమ్మంనించి ట్రాన్స్ఫర్ మీదొచ్చాడు. వీరు సూన్నాణ గారు- ఈ షాపు ప్రొప్రయిటరు- మనలాంటి వాళ్ళకి కల్పవృక్షం. అందుకే షాపుకి ఆపేరు పెట్టారు."

రామ్మూర్తి పరిచయాల లాంఛనం పూర్తి చేశాడు.

సుబ్రావ్ కల్పవృక్షానికి వినయంగా నమస్కరించాడు.

"ఎక్కడో చూసినట్టుంది" అన్నాడు సూన్నాణ కళ్ళజోడు సర్దుకుంటూ.

"మా గుమాస్తా జాతంతా ఒకేలా వుంటుంది గదండి- అంచాత చూసినట్టే వుంటుంది ఏమంటారు. రామ్మూర్తి చిల్లర డబ్బుల్లా గలగలా నవ్వాడు.

"అలా అనికాదు." సూన్నాణ పట్టి పట్టి చూస్తుంటే పెళ్ళి చూపుల కూర్చున్న కన్నెపిల్లలా సిగ్గుపడ్డాడు సుబ్రావ్.

లాంఛనాలు మాటాడుకున్నాక తాంబూలాలతంతు జరిపించినట్టు కల్పవృక్ష పద్దు పుస్తకంలో సుబ్రావ్ పేర ఖాతా పెట్టించాడు రామ్మూర్తి.

సుప్రభాతంతో మొదలయే టూత్ పేస్ట్ దగ్గర్నించి నేటి ప్రసాదాలు సమాప్తం అనే టాబ్లాయిడ్ వరకు మరచి పోకుండా తీసుకున్నాడు రామ్మూర్తి.

సేల్స్ కౌంటర్లోవున్న సుబ్రాడు రామ్మూర్తి కన్నా చలాకీగా- పేస్ట్‌తో పాటు బ్రష్షు టంగ్‌క్లీనరు, బ్లేళ్ళతో పాటు షాంపూ, కర్చీఫ్‌లతో పాటు ఇండిపెండెంట్ క్రీమ్, టార్టాయిస్‌తో పాటు మైసూర్ అగర్‌బత్తి చేర్చి రామ్మూర్తికి గుర్తురానివి పూరించాడు.

స్పెన్సర్ కంపెనీకి సోదర సంస్థలా కనిపిస్తున్న కల్పవృక్ష సౌందర్యం చందమామలా కనబడి- అందులో మచ్చలాంటి బిల్లు సంగతి పట్టించుకోలేదు సుబ్రావ్.

"అసలైంది మర్చిపోయాను" రామ్మూర్తి కొంపలు మునిగినట్టు కేక పెట్టాడు.

కొట్టు పట్టికెళ్దాం అంటాడేమో అనుకున్నాడు సుబ్రావ్. అద్దెకి గది దొరకలేదు కాబట్టి అంతకు తెగించడు అనుకున్నాడు ధైర్యంగా. "అయిదు మీటర్లు ప్లాస్టిక్ తాడు" "అన్నాడు రామ్మూర్తి"

"ఎందుకు" సుబ్రావ్‌కి తాడు ప్రయోజనం దృగ్గోచరం కాలేదు.

"ఎందుకా అందుకే నిన్ను సుబ్రావ్ అన్నారు. అప్పులాళ్ళు పీకలమీద కూచున్నప్పుడో, మీ నాయనమ్మ తను చూసిన నల్లబంగారాన్నే కట్టుకోవాలని పట్టు బట్టినప్పుడో, ఆఫీసరు అయిదు రోజుల్లో ఏడు మెమోలిచ్చినప్పుడో అమెరికా పాకిస్తాన్‌కి అణుమాత్రం సాయం చెయ్యనని అలిగినప్పుడో అసలేం తోచనప్పుడో- వురేసుకోడానికి."

"ఏడు మీటర్లుంది సార్! వుంచండి పనికొస్తుంది" అన్నాడు సేల్స్ సుబ్రాడు అనుమతి కోసం చూడకుండా పాక్ చేస్తూ.

"దేనికి- వురికేనా" అన్నాడు రామ్మూర్తి. "ఖలేవారండీ మీరు- వూరికే యిస్తాను ఆ రెండు మీటర్లూ వుంచండి."

"నే చెప్పలా- కల్పవృక్షం" రామ్మూర్తి కాష్ కౌంటర్ కేసి చూశాడు. సుబ్రావ్ ఖాతా పుస్తకంలో సంతకం పెడుతున్నంత సేపూ సూన్నాణ అతన్నే చూస్తున్నాడు.

"అప్పుడప్పుడూ వొస్తుండండి సార్! ఖాతా పెరిగి పోయిందనీ- డబ్బు సద్దుబాటు కాలేదనీ మొహమాట పడకండి."

"ఇహనా అవసరం లేదంటారు." రామ్మూర్తి కౌంటర్ మీదున్న పాకెట్ లోంచి సిగరెట్ అందుకున్నాడు.

"అలా అనకండి సార్! మీరుండబట్టేకదా ఆయన మా షాపుకి దయచేశారు," రామ్మూర్తి, సుబ్రావ్ సామానుతో బైట పడ్డారు.

"నీమొహంలో ఏదో కళుందోయ్- చూసినవాడు చూపు తిప్పుకోలేక పోతున్నాడు." సుబ్రావ్ తలొంచుకున్నాడు సిగ్గుతో- రామ్మూర్తి కంగారుగా జబ్బపట్టుకుని పుట్ పాత్ మీదకి లాగేశాడు సైకిలుకు డాష్ివ్వబోతున్న సుబ్రావ్‌ని,

"ఇహ గదివేట మిగిలింది. ఇవి నీ వసతి గృహమైన ఆఫీసులో పడేసి ఇంజన్‌కి టిఫినూ కాఫీ తగలేసి ఆ పనిలో పడదాం. అన్నట్టు- నీవి కొత్త చెప్పులేగా."

o o o •

అద్దెయిల్లు అరగంటలో దొరికే సరికి సుబ్రావ్ మొహంలో ఒక్క కళ కాదని, పదహారు కళలూ వున్నాయని గట్టిగా ఉద్ఘాటించాడు రామ్మూర్తి. లేకపోతే సెపరేట్ పోర్షన్ విత్ వాటర్ ఫెసిలిటీ అండ్ పనిమనిషి, కలుపుగోలుగా వుండే యింటాయన, చప్పుళ్ళకి దూరంగా నాలుగు రకాల కొట్లకి దగ్గరగా వుండే సెంటరు, అందుబాటులో ఆఫీసు, సినిమా హాళ్ళు- అదృష్టమేమరి!

"అద్దె నూటపాతిక"

క్షణం ఆలోచించకుండ నెలద్దె అడ్వాన్స్ యిప్పించేశాడు

రామ్మూర్తి.

"నీసమస్యలిలా చకచకా తీరిపోవటం చూస్తుంటే రాజీవ్ గాంధీకున్న సుడి నీకున్నట్టు అనుమానంగానూ, అసూయగానూ వుందోయ్."

సుబ్బారావు అటూయిటూ సైకిళ్ళు రావటండా చూసుకుని సిగ్గు పడ్డాడు,

సుబ్రావ్ ఆఫీసులో చేరిన గంటలో తనే పరిచయం చేసుకున్నాడు.

హెడ్ కర్కుతో చెప్పి అద్దె గది దొరికే వరకూ ఆఫీసులోనే వసతి ఏర్పాటు చేశాడు. నాలుగ్గంటల్లో 'మీరు' ని 'నువ్వు' గా మార్చేశాడు. చూసే వాళ్ళకి వీళ్ళిద్దరి స్నేహం పూర్వ జన్మదించో, గోళీలాటవించో, కాలేజీ చదువుల్నించో కనీసం ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజి నించో ప్రారంభమైవుంటుందని పించింది.

శుక్రవారం సాయంత్రం ఖమ్మం వెళ్ళి సామానుతో సహా ఆదివారం వుదయానికే తిరిగొచ్చాడు సుబ్రావ్-

వచ్చే సరికి తన గది శుభ్రం చేయించి గృహప్రవేశానికి వీలుగా సిద్ధం చేసి యింటాయన వేయించిన ఈజీ ఛైర్లో ఆయన పేపరే చదువుతూ కూచున్నాడు రామ్మూర్తి.

"పాలు పొంగిస్తావా నాయనా" యింటాయన అడుగు తుంటే సుబ్రావ్ రామ్మూర్తి కేసి చూశాడు.

"లేందండీ కాపరం పెట్టటం లేదుగా- ఈ పూటకి యిద్దరం కలిసి కాఫీ తాగేస్తే తగు మాత్రం శాంతి చేసినట్లే."

"నే పంపిస్తాలే బాబూ!" యింటాయన సుబ్రావ్‌కి చెప్పాడు.

"పొరుకారి కాఫీ అన్నాను, టిఫిను కూడా చేరిస్తే పోయేది. ప్రాప్తం వుండాలి." రామ్మూర్తి, సుబ్రావ్ సామాను సర్దటం మొదలు పెట్టారు.

రామ్మూర్తి ప్లాస్టిక్ తాడుతో గదిని రెండుభాగాలుగా చేశాడు.

"ఇది బెడ్‌రూం ప్లస్ డైనింగ్ ...బయట సిటింగ్ రూమ్" రెండు లుంగీలు తాడు మీద వేలాడేసి సెక్షన్లు సెపరేట్ చేశాడు.

సుబ్రావ్ మురిసిపోవటం మొదలెడుతుండగా పనిమనిషి రెండు ప్లేట్లలో వుప్మా తీసుకొచ్చింది.

సుబ్రావ్ ఆశ్చర్యం, రామ్మూర్తి ఆనందం పడ్డారు.

"నా మాట వినేదు గదా ముసలాడు" గొంతు తగ్గించి గొణిగి, యిదీకావే వుంది నీకేదేనా ఎమర్జెన్సీవస్తే పనిమనిషి మీద అరిస్తే చాలు పన్లు జరిగి పోతాయి. రోజూ కాకపోయినా ప్రతాదివారం పిగడితొస్తే వుప్మా విత్ జీడిపప్పు గేరంటీ... అప్పై... రామ్మూర్తి మిర్చి ముక్క కొరికి ఆపైన చెప్పలేక ఆగిపోయాడు.

ఆఫీసులో అందరి వివరాలు, విశేషాలు వివరంగా చెప్పాడు రామ్మూర్తి.

దాదాపు అంతా చెడ్డవాళ్ళే!

అతని కళ్ళకి మంచి అన్నది కనబడినట్టులేదు.

"చాలా జాగర్తగా వుండాలి భాయ్! మనం అనుక్షణం ఏం చేస్తున్నామో వెయ్యికళ్ళతో చూసేవాళ్ళు, పదివేల నోళ్ళతో కూసే వాళ్ళు, మేనేజరుకి మోసే వాళ్ళు- రకరకాల మనుషులు అంతా మన్లాగే వుంటారనుకోకు."

రామ్మూర్తి గీతోపదేశం. తనే సొంత కళ్ళతో చూసి తెలుసుకోవాలనుకున్నాడు సుబ్రావ్. అందరిలోకి శాస్త్రి విచిత్రంగా కనబడ్డాడు. ఏ రోజూ పదిన్నరలోగా ఆఫీసుకి వచ్చేవాడు గాదు.

రాగానే హెడ్ క్లర్క్‌తో పావుగంట చివాట్లు తినే వాడు. అప్పుడప్పుడూ మేనేజరు వాత పెడతాడు. అతను చెప్పే వివరణ వాళ్ళు వినేవాళ్ళు కాదు. హెడ్ క్లర్క్ మాత్రం తరచుగా శివమెత్తి పోయేవాడు.

"వాకిట్లో అడుగు పెట్టగానే పిల్లి ఎదురొచ్చింది సార్"

"వస్తే- నువ్వేమన్నా ఎలకవా భయపడి పారిపోడానికి"

"నా దినఫలం అసలే బాలేదు సార్ యివాళ్ళ"

"శాస్త్రి? దిన ఫలం తప్ప పేపర్లో మరేదన్నా చదువుతావోయ్ నువ్వసలు... నీలాంటి ఇర్రెగ్యులర్ ఫెలోస్ వల్లే పన్లు జరగటం లేదని మండిపడుతోంది ప్రభుత్వం. ఇంక్రిమెంట్ కట్లూ పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్లూ ఎందుకొచ్చిన న్యూసెన్సు చెప్పు నీకు నాకూ. నో! అయ్‌కాంట్ టాలరేట్"

శాస్త్రి అవాల్టి కోటా అయిపోయినట్లు మొహాన పట్టిన చెమట



తుడుచుకుని సీట్లో కూలబడే వాడు. టేబిల్ మీద ఫైల్స్ సర్దుకునే వాడు. లెదర్ బాగ్‌లోంచి చిన్న పటం ఒకటి తీసేవాడు. దానికి కాస్త కుంకం మెత్తి మొహానికి అద్దుకునేవాడు. ఫైల్స్‌కి అద్దేవాడు.

కొత్తగా ప్రేమలేఖ వచ్చినవాడు ఒకోవాక్యం పదే పదే చదువుకున్నట్టు- ఆ పటాన్ని వదల్లేక వదల్లేక బాగ్‌లో పెట్టేవాడు. ఒక ఫైలు చూడ్డం పూర్తయాక నోట్ రాసేముందు మళ్ళా బాగ్, పటం కుంకం మొత్తం తతంగం జరగాల్సిందే!

ఫైల్ నిండా కుంకం బొట్లు, చెమట మరకలూ-

సుబ్రావ్ రామ్మూర్తిని అడిగాడు.

"అదో చిత్రమైన కేసు. బాజూపేద సినిమాలో జేబులో బొమ్మతంతు, ఆ పటం లేకపోతే నీరసించి మూర్ఛరోగిలా అయిపోతాడు. అదుండబట్టే జీతం సవ్యంగా వస్తోందనీ, ఇంక్రిమెంట్లు ఆగటం లేదని అతని నమ్మకం. ఒక్క వంటరిగా దొరికావంటే దైవ మహిమలు చెప్పి నీ బుర్ర తినేస్తాడు."

"మరి- పైవాళ్ళు ఏమీ అనరా? మెమోలూగట్రా"

"పిచ్చివాడా! దేవుడంటే అందరికీ భయమే- ఎంత నాస్తికు

బైనా పరీక్షలకి, ఇంటర్వ్యూలకి వెళ్ళేటప్పుడు డాక్టర్లు పెదవి విరిచినప్పుడు కాస్త నమ్మకం కలిగితే చాలు ఆడ్డిపరకతో గోదారి ఈదేస్తాడు. శాస్త్రిని ఏవన్నా అంటే తనకేం జరుగుతుందో అని ప్రతివాడికి భయమే! అంతెందుకు- మన మేరు క్రిస్టియన్ గదా కాస్త తల్నొప్పి వస్తే పనున్నట్టు శాస్త్రిని పిలిః కుంకం పెట్టించుకుంటాడు. బయటకొచ్చేటప్పుడు కర్చీఫ్‌తో తుడిచేసుకుంటాడనుకో"


"మన హెడ్‌క్లర్క్‌గారికి అంతగా నః కం వున్నట్టులేదు"

"వుండేది ఒకప్పుడు. ఎనిమిది మంది ఆడపిల్లలు పుట్టినా వంశోద్ధారకుడు పుట్టకపోయేసరికి నమ్మకం రు కారిపోయింది. అయినా ఆడపిల్ల పెళ్ళిళ్ళకోసం కాస్త భయం శక్తి ప్రదర్శిస్తూనే వుంటాడు. ఎటొచ్చీ తీర్థయాత్రలూ, మొః బట్ను తగ్గాయి అంతే. "శాస్త్రికి ప్రమోషన్ రాలేదా" జాలిగ అడిగాడు సుబ్రావ్

"పటం మారిస్తే వస్తుందేమో! సలహా యిచ్చిచూడు."

o o o o

ఆఫీసులో సుబ్రావ్ దృష్టిని ఆకర్షించిన మరో వ్యక్తి మిస్. ప్రేమారావు.



మరో నలుగురు ఆడంగులున్నా ఆ అమ్మాయి ప్రవర్తన, మాటతీరు ప్రత్యేకంగా వుంటాయి.

"ఈ చీర కట్టుకుంటే మీరు చాలా అంటారు"

"కట్టుకోకపోతే యింకా బావుంటా:రా- లేక మరో చీర యితే అసలు బావుండనా"

"మాచింగ్‌లో మీ టేస్ట్ అద్భుతం..! తరవాతే ఎవరైనా"

"అందుకే మాచెన్ రావటం లేదే! అంతా నాకళ్ళ ముందే పెళ్ళిళ్ళు చేసేసుకుంటున్నారు."

"మీ నవ్వు గోదారిలా గలగలా, కోయిలలా కిలకిలా, వెన్నెలలా హాయిగా."

"మనసుతో నవ్వితే ఎవరిదైనా అంతే! నవ్వు కున్న గుణమది- పెదవులతో నవ్వితేనే వస్తుంది చిక్కు- నాగుబాములా మిల మిలా, చీకట్లో నాగులేదిలా తళతళా నంగిబుద్ధిలా అసహ్యంగా"

ప్రేమారావు సంభాషణ తీరే అంత. కొత్తగా వచ్చిన వాళ్ళు ధైర్యం చెయ్యాలి కాని పాతవాళ్ళు తెగబడి పలకరించరు-

పలకరించినా హలో అని పూరుకుంటారు కాని వాదానికి దిగరు.

పెళ్ళి కాలేదన్న దిగులు కనబడదు.

ఉద్యోగం చేస్తున్న పొగరూ లేదు.

చాలా మంది ఆడపిల్లల్లా తెచ్చిపెట్టుకున్న సిగ్గు, అదోలా మాట్లాడ్డం దొంగ చూపులు ప్రేమారావులో మచ్చుకి కూడా లేవు.

తోటి మగాళ్ళతో సరాగంగానూ, కొందరాడపిల్లలతో ఎగతాళిగానూ మాట్లాడే రామ్మూర్తి ప్రేమారావు విషయంలో పన్నెత్తడు.

అప్పుడప్పుడు కన్నెత్తి కొసల నుంచి దొంగ చూపులు మాత్రం సారిస్తాని గమనించాడు సుబ్రావ్.

ఆఫీసులో చేరిన మర్నాడు తనే పరిచయం చేశాడు.

ప్రేమారావు ప్రశ్నల వర్షం కురిపించింది.

"పెళ్ళయిందా- నేనుత్తై చేస్తానని భయపడకండి"

"స్కూటరుందా- ఎప్పుడూ లిఫ్ట్ అడగన్లెండి"

తన మాటకి తనే గలగలా నవ్వేసింది.

సుబ్రావ్ కుదుటుకు పోయాడు.

తనకే కనబడనంత సన్నగా నవ్వాడు.

"మీరిద్దరూ మంచి ఫ్రెండ్సను కుంటా-క్లాస్ మేట్సా"

రామ్మూర్తి జవాబుకి తడబడ్డాడు.

"పరిచయం అంతే" అన్నాడు.

"సుబ్రావ్ గారూ! రామ్మూర్తిగారు డేంజరస్ పర్సన్ జాగర్త" అని మళ్ళా నవ్వేసింది.

ఎరక్కపోయి పరిచయం చేశాననుకున్నాడు రామ్మూర్తి.

"డేంజరస్ అంటే భయపడకండి- వ్యాజస్తుతో సుత్తో ఏదో అంటారు చూడండి అలాంటి దన్నమాట- ఉదాహరణకి- పాయసం పెట్టి పంచదారేసేస్తాడు బూరెలు పెట్టిబెల్లవేసేస్తాడు. అన్నం పెట్టి కూరేసేస్తాడు అలాంటి వాడన్న మాట." ప్రేమారావు నవ్వుల్లో వుండగా ........

"వస్తామండీ! మావాణ్ణి ఫాన్సీ షాపుకి తీసుకెళ్ళాలి" అన్నాడు సుబ్రావుని లాగుతూ.

"ఫాన్సీ షాపుకో ఫాన్సీ సామాను కొనేస్తాడు." ప్రేమారావు నవ్వుతూనే వుంది. మంచిపిల్ల అనుకున్నాడు సుబ్రావ్. అందంగా వుంటుంది అని కూడా అనుకున్నాడు.

తననందరూ బంగ్దాయి అంటుంటారు. పెళ్ళాం గడుగ్గాయి అయితే గాని కాపరం సజావుగా నడవదని కూడా అంటూంటారు. ప్రేమారావు గడుగ్గాయే!

o o o o

"సుబ్రావ్ బర్త్‌డే!" రామ్మూర్తి స్వీట్ పాకెట్ తో సుబ్రావ్‌ని వెంటేసుకుని ఆఫీసంతా తిరుగుతున్నాడు.

"గదీ అదీ సౌకర్యంగా వుందటోయ్" హెడ్‌క్లర్క్ అడిగాడు.

సుబ్రావు తలూపాడు.

"మీ ఆశీర్వచనం" తలూపేచోట పడాల్సిన డైలాగ్ సప్లయ్ చేశాడు రామ్మూర్తి.

"ఓయింటి వాడవయితే యిలా పాకెట్‌తో సీటు సీటుకి తిరక్కుండా యింట్లోనే టిఫిన్ భోజనవో పెట్టే సదుపాయం వుండేది కదా"

"మీలాంటి పెద్దలు తల్చుకుంటే దెంత పని." అన్నాడు రామ్మూర్తి.

సుబ్రావ్ సిగ్గుల పెళ్ళికొడుకయా ు. హెడ్ క్లర్కు సీటు దూరంకాగానే.

"ఎరేస్తున్నాడు గురుడు- అలాగే ట్టివుంచు పని కొస్తాడు" అన్నాడు రామ్మూర్తి.

ఇద్దరూ తనవేపు రావటంతో ా లోంచి తీసిన పటం లోపల పెట్టేశాడు శాస్త్రి.

"ఆయుష్మాన్ భవ" అన్నాడు స్వీటు అందుకుంటూ-

బర్త్‌డే మీనా- సుబ్రావ్‌గారిదా" ంది ప్రేమారావు పాకెట్ ఒకరి చేతిలోనా, అందించే స్వీటు మరొ చేతిలోనూ చూస్తూ.

"సుబ్రావువే! పొద్దునే మొహమా పడుతూ చెప్పాడు. ఈ ఏర్పాటు చేశాను."

"ఇంతటితో సరిపెట్టేస్తారా- సా మంత్రం రూముకి రమ్మంటారా."

"తొందర పడకండి— రూముకెళ్ళి ఆతిధ్యం తీసుకోటానికి



టైముంది."

"ఎంతటైముందో అదన్నా చెప్ండి రోజులో నెలలో సంవత్సరాలో లెక్కేసుకుంటూ వుంటాను."

"మన్లాంటి వాళ్ళు పూనుకుంటే ణాలే కావచ్చు."

"మన అంటున్నారు- మీరా.... నేనా...."

"ఎలాగైనా అనుకోండి- వస్తాండి మేనేజరుగార్ని కలవాలి' రామ్మూర్తి కదిలాడు.

"రామ్మూర్తిగారూ' ప్రేమారావ పిలుపుతో ఆగాడు.

"సుబ్రావుగారు ఏళ్ళొచ్చినా మెత్తగానే వుంటున్నారు. కాస్త చురుకుతనం పెరక్కపోతే నాలాంటి ళ్ళతో వేగటం కష్టం—"

"చూస్తారుగా! ఓనెల తిరిగే సరి చాకులా తయారు చేస్తాను ఆతనితో వేగటం కష్టమని మీరే అంటాు.'

○ ○ ○

మెతక తనం వదిలించి చురుతనం పెంచే నెలరోజుల కార్యక్రమానికి మర్నాడే ప్రారంభోత వం చేశాడు రామ్మూర్తి.

ఆఫీసు వ్యవహారాల మెళకువల తెలిసుండటం మంచిదని తనటేబిల్ పనికూడా సుబ్రావ్‌కే అప్ంచాడు.

సుబ్రావ్ చేస్తున్న కొద్దీ పనిపెరిగింది. మిస్. ప్రేమారావు గమనించిం. చురుకుతనం పెంచటవంటే యిదా అన్నట్టు చూసింది రామ్మూర్తి కేసి.

చూస్తుండం- ఒక్క నెల చేత్తో సైగ చేశాడు రామ్మూర్తి.

రిక్వెస్టుతో మొదలుపెట్టి తనపని యింకా పూర్తి కాలేదని డిమేండ్ చేసే స్థితికి చేరాడు ఒక వారంలో-

ఆవారం రోజుల్లో సుబ్రావ్‌లో మార్పు వచ్చినమాట నిజం.

బెనిట్ షో టికెట్లంటూ వచ్చిన వాళ్ళని కసిరేడు.

"ఆసులో అందరూ కొన్నారు సార్"

"మరిహనే- నేనొకణ్ణీ కొనక పోతే నష్టం లేదులే"

"సోషల్ సర్వీ సండీ"

"సర్వీస్ కాదు ఎక్స్ ప్లాయిటేషన్"

"మీకూ అవసరాలు రావచ్చు."

"పని చెయ్యకుండా వూరి మీదపడి తినటం నాకు అలవాటు లేదు. అవసరమూ రాదు."

ఫ్యూన్ వీరాస్వామి దసరా మామూలడిగాడు.

"ఏం.... జీతం రావటం లేదా"

"పండగ్గదయ్యా"

"నాకు లేదా పండగ- నేనెవణ్ణీ ముష్టి అడగటం లేదే"

ముష్టేవిటండీ- మరీ చదువు కోనోళ్ళు మాటాడినట్టు."

"నా కొచ్చిన చదువదే! మామూలు అంటే అర్థం మా కెవరూ చెప్పలేదు."

వీరాస్వామి మళ్ళా అడగలేదు. పైగా కరెంటాఫీసు, ఇన్ కంటాక్స్ ఆఫీసు వగైరా తండాలుగా వచ్చి నప్పుడు సుబ్రావ్ లోలికి వెళ్కుండా వాళ్ళ పరువు కాపాడాడు.

ఓ కొలీగ్ చిట్ ఫండ్ పాడి హామీ సంతకం కోసం వచ్చాడు.

"మీరు కట్టక పోతే"

కట్ట కుండా ఎందు కుంటామండీ".

"కట్ట లేకపోతే"

ఒక ఆఫీసులో పని చేస్తున్నాం ఆ మాత్రం నమ్మకం సాయం వుండాలండీ"

"ట్రాన్స్ ఫరైతే"

"ఎక్కడి కెళ్ళినా జీతం వస్తుంది గదండీ"

వస్తుంది. కాని కట్టరు. హామీ యిచ్చిన వాళ్ళ దగ్గర ముందు వసూలు చేస్తారు. అదివసూలు చేసుకోటానికి మీరు బదిలీ అయిన వూరికి ప్రతి నెలా తిరగాలి. అప్పుడు నన్నుద్ధ రించినట్టు మాట్టాడ తారు. ఈ న్యూసెన్స్ నేను పడలేను."

సుబ్రావ్'సారీ' అనికూడా అనలేదు రామ్మూర్తి నోరు తెరుచుకు వినేవాడు. కళ్ళు మూతపడ కుండా చూసేవాడు. తన చిట్ ఫండ్ హామీకి సంతకం పెట్టిస్తూ యింకెవరికీ పెట్టొద్దని గట్టిగా వార్నింగి చ్చాడు. మిగతా విషయాల్లో నియమ నిబంధనలేం పెట్టలేదు.

పది రోజుల్లో యిరవై కుండలు పగల గొట్టి మాట్టాడిన సుబ్రావుకి అంత చురకుతనం, కరుకు తనం ఎలా వచ్చిందో రామ్మూర్తికి అంతు పట్టలేదు.

మిస్ ప్రేమారావు నవ్వింది జుట్టు పీక్కుంటున్న

రామ్మూర్తిని చూసి.

o o o o

ఆవకాయ అన్నం తింటున్న వాడికి పదం గ్లాసందిచినట్లు కనబడ్డాడు సుబ్రావ్. నిన్నటిదాకా వున్న రుకుతనం స్విచాఫ్ అయిపోయిందా అనిపించింది రామ్మూర్తికి "ఏకథ" అన్నాడు సుబ్రావ్ టేబిల్ దగ్గరకెళ్ళి పరామర్శతో వ దిగాలు పడిపోయి టేబిల్లో మడతను పెట్టి విప్పి వుండచుడు త టెలిగ్రామ్ అందించాడు.


పెళ్ళి ఫిక్సయిందనీ ఒకసారి రమ్మనీ వర్తమానం.

"కంగ్రాచులేషన్స్! దీనికింతగు వేలం- పెళ్ళంటేకొత్తబట్టలు, ఆడుకోటానికో బుట్టబొమ్మ అని అనంద శాస్త్రి గాంధీగారు. జామ్మంటు వెళ్ళి ధగనుజగలు బట్టలు కట్టి చేసుకుని వచ్చెయ్. ఖర్చులకి నేడుప్పు సద్దుతారే" సుబ్రావ్ మరీ క్రుంగి పోయాడు.

"నాకి పెళ్ళి యిష్టం లేదు."

"ఎంచాత"

నలుగురిలో బావుండదని లొకేషన్ కాంటీన్ దగ్గరకి



మార్చాడు రామ్మూర్తి. "ఆ పిల్ల చదువుకోలేదు పైగా నాకునచ్చ లేదు. చేసుకోకపోతే మా నాయనమ్మకి కోపవస్తుంది."

"అయిన సంబంధవా"

అవునన్నట్టు తలూపాడు, "ముహూర్తాల పెట్టుకునే దాకా ఎందుకాగావ్- ముందే చెప్పుండాల్సింది."

"చెప్పి చెప్పి విసుగుపుట్టి చెప్పాపెట్టకుండా వుద్యోగంలో చేరాను. ఈ వూరొచ్చాక రాహుకేతువుల్లా యిద్దరు తయారయ్యారు నాఖర్మానికి."

"వాళ్ళెవరు"

"మంచివాళ్ళని పొగిడారుగా మీరు.... వాళ్ళే! కల్పవృక్ష సూర్నారాయణ ఒకడు. ఇద్దరూ మానాయనమ్మ నిఘా విభాగం మనుషులని నాకేం తెలుసు. ఊపిరి పీల్చినా వుత్తరం రాసేసే వాళ్ళు. అలాంటిది- నేను కాస్త స్వేచ్ఛగా తిరగటం చూసి...."

"తిరిగితే తప్పేవిటి.... నాతోనేగా తిరిగేది- అనూన్నా ణా అంతు తేలుస్తాను. మీయింటాయన బుర్ర జీకి చిప్పులా చితగ్గొట్టే స్తాను. మనమేవన్నా రోజూ సెకండ్ షోలకెళ్ళమా- బార్లంట తిరిగామా- గదిలో పేకాట దుకాణం పెట్టామా అదీ గాక ఆదివారం తప్ప గదికి నేను రానే రానయ్యో......" రామ్మూర్తి అనుమానంగా ఆగాడు.

కాంటీన్ సర్వర్ బైట నుంచున్న తమకి కాఫీలు తెచ్చి నందు క్కాదు అతను ఆగింది. ఆదివారం కాక మిగతా రోజుల్లో సుబ్రావ్ గదికీ- షికారుకీ- సినిమాకీ- చివరికి బారుకి- సుబ్రావ్ కళ్ళలోకి చూశాడు రామ్మూర్తి. అతని చెయ్యి వణుకుతోంది. రామ్మూర్తి అనుమానాలకి ఆకారం ఏర్పడు తోంది.

o o o o o o

"పాపం రామ్మూర్తి గారు మంచి వాడండీ- మేనేజరు నుంచి పీరాస్వామి వరకు ఎవరు ఏపని చెప్పినా సొంత పనే అను కుని చేసిపెడతారు." మిస్. ప్రేమారావు సుబ్రావ్ కొని తెచ్చిన సన్న జాజులదండ జడలో పెట్టుకుంటూ అంది.

"అతని కళ్ళకి అంతా చెడ్డ వాళ్ళుగానే కనబడతారు. నా కది నచ్చదు." సుబ్రావ్ రామ్మూర్తిపై వెలువరించిన తొలి అభిప్రాయం అది.

"అందుకు అయనకి కొందరు చేసిన అన్యాయం కారణం కావచ్చు. ఎదట పొగిడి వెనకాల వెక్కిరించే మనుషులు తారస పడుండవచ్చు. అవసరాని కుపయోగించుకున్న వాళ్ళే పనికాగానే గడ్డి పరకలా తీసి పారెయ్యటం అయ్యుండ వచ్చు. అన్నిట్నీ మించి యింట్లో సుఖం...." ప్రేమారావు ఆగిపోయింది.

"రామ్మూర్తి గారికి పెళ్ళయిందా" అశ్చర్యంగా అడిగాడు సుబ్రావ్.

"ఇంటి కెప్పుడూ పిలవలేదే నని అనుమానం వచ్చిందా- అయనకా అదృష్టం లేదు. ఓ రోజు చెప్పకుండానే వెళ్ళాను. చిన్న తుండు చుట్టుకుని బియ్యంలోరాళ్ళేరుతున్నారు. వాళ్ళావిడ ఈజీ ఛైర్లోకూచుని తెలుగు నవలచదువుకుంటూ బఠానీలు తింటోంది. నన్ను చూసి తత్తర పడ్డారు. ఆవిడ మాత్రం నా వునికినే గుర్తించలేదు. అలాంటి యిల్లాల్ని చూడ్డం అదే మొదటిసారి. మర్యాద కోసం రెండు నిమిషాలుండి వచ్చేశాను. మర్నాడు రామ్మూర్తిగారు వంద సార్లు సారీ చెప్పారు. "పాపం"

"పాపమేమరి! కట్నానికి కక్కుర్తి పడితే కొన్ని కష్టాలు తప్పవు."

ప్రేమారావు టైం చూసుకుంది. ఎనిమిదిన్నర.

పార్కులో జనం పల్చబడ్డారు. "వెళ్దామా" అంది.

"తాజ్ లో భోజనం నాజ్ లో సినిమా."

"తప్పదా"


"పుట్టిన రోజు కదా"

తాజ్ లో ఫేమిలి రూమ్ లోకి వెళ్తుంటే బైట కూచుని చపాతీలు తింటున్న కల్పవృక్ష కళ్ళు సుబ్రావ్ మీదపడి ప్రేమారావు మీదకి ఎగిరాయి.

o o o o o o

సుబ్రావ్ ఫైల్స్ లో నిండా మునిగివున్నాడు. "ఇవాల్టికి రెస్ట్ తీసుకో- నీ పనికూడా నే చేసేస్తాలే" అన్నాడు రామ్మూర్తి.

"పరవాలేదన్నే! ఎంత.... రెండు గంటలపని." సుబ్రావ్ తలెత్తకుండానే చెప్పాడు. నిన్నటి నీరసం లేదుగాని కంగారుగుంది. రామ్మూర్తి తన సీటు కేసి వస్తూ ఆఫీసు గుమ్మం దగ్గర నూతన్ ప్రసాద్ ని చూశాడు. సినిమా యాక్టరుకి ఆఫీసులో ఏంపనో- ఎందు



కొచ్చాడో అర్థంకాక ఎలా రిసీవ్ చేసుకోవా అర్థంకాక "నమస్కారం సార్! ఎప్పుడొచ్చారు- షూటింగా- నాల్రోజులుంటారా-రండ్రండి" అంటూ ఆఫీసు తనదే అయినట్టు అతను తన ఖాల్య మిత్రుడైనట్లు ఆహ్వానించాడు.

ఆఫీసులో అందరి చూపులూ ఆ వేపు తిరిగాయి.

సీటొదిలి షేక్‌హాండిచ్చేవాళ్ళు మెరిసే కళ్ళతో నోటమాట లేకుండా చూసేవాళ్ళు.

నుంచుని గౌరవంగా ప్రకటించేవాళ్ళు మొక్తరయితే ఎవడి గొప్ప అన్నట్లు కుర్చీలో మరింత బిగదీసుకు 'యేవాళ్ళు అందర్నీ పలకరిస్తూ ముక్తసరిగా జవాబు లిస్తూ మేనేజ గదివేపు నడిచాడు నూతన్ ప్రసాద్.

"నమస్కారం" అంది మిస్ ప్రేమా ావు వి న య ం గా నిలబడి.

నూతన ప్రసాద్ పరిశీలనగా చూస్తు ప్రతి నమస్కారం చేశాడు.

అతని రాకను పట్టించుకోంది ఆఫీసు సుబ్రావ్ ఒక్కడే-

"దేశం చాలా క్లిష్టపరిస్థితుల్లో వుంది-గురూ ఆ సినిమాలో.. "రామ్మూర్తి సుబ్రావ్‌తో ఏదో చెప్పబోతుంటే.

"మేనేజరుగారు రమ్మంటున్నారు" అన్నాడు వీరాస్వామివచ్చి

"నన్నా" రామ్మూర్తి లేచాడు.

"మిమ్మల్ని కాదండి....తవర్నండి" సుబ్రావ్‌తో చెప్పాడు. సుబ్రావ్ పెన్ను మూశాడు.

నన్ను పిలిచినా -బావుణ్ణు- మరికాసేపు దగ్గరగా చూసి అతన్నటించినసినిమాల్లో జోకులు చెప్పి మేనేజర్ని కూడా నవ్వించే వాణ్ణి" అనుకున్నాడు రామ్మూర్తి.

"చూడు రామ్మూర్తీ! ఇతగాడికి పెళ్ళయిందా" హెడ్‌క్లర్క్ ప్రశ్న మరింత చిరాకు కలిగించింది. అరగంట తరువాత సుబ్రావ్ బైటకొచ్చాడు.

రామ్మూర్తి ఆత్రుతగా అడిగాడు ఎందుకు పిలిపించాడని.

సుబ్రావ్ చెప్పే స్థితిలోలేడు. మొహం కోపంగా కందగడ్డలావుంది.

పదినిమిషాల్లో నూతన్‌ప్రసాద్ వచ్చాడు ఒక స్లిప్ మడత పెట్టి సుబ్రావ్ టేబిల్ మీద పడేశాడు.

"వస్తానండీ! నమస్కారం" అని అందరికీ చెప్పి షేక్ చెయ్యటానికి హాండ్ దొరకనివ్వకుండా బైటకు దూసుకుపోయాడు.

o o o o o o

ఆఫీస్ టైమయ్యాక సుబ్రావ్, రామ్మూర్తి కాంటీన్ దగ్గర నిలబడ్డారు. రామ్మూర్తి సస్పెన్స్ భరించలేక పోతున్నాడు.

"నూతన్ ప్రసాద్ మా బాబాయి గారి అబ్బాయి. మా నాయనమ్మకి నేనంతో అతనూ అంతే."

"అయితే..."

"మా నాయనమ్మని వొప్పించి పెళ్ళి తప్పించాడు."

రామ్మూర్తి కంగ్రాచులేషన్స్ అనొచ్చో అనకూడదో అని ఆగాడు. మిస్ ప్రేమారావు వస్తూనే అడిగింది.

"కాఫీ అయినా యిప్పిస్తారా రామ్మూర్తిగారూ"

"ష్యూర్"

రామ్మూర్తి లోపలి కెళ్ళి సర్వర్‌తో చెప్పాడు మూడు కాఫీ తెమ్మని, తిరిగి వచ్చేసరికి ప్రేమారావు, సుబ్రావ్ కలిసి ఓ కార్డు అందించారు.

వధూవరులు ప్రేమ సుబ్రావ్ "కంగ......" అంటూ సర్వరిచ్చిన కాఫీ అందుకున్నాడు రామ్మూర్తి.

"మీట్ మిస్టర్ సుబ్రావ్..." రామ్మూర్తి కేక ఆఫీసులో మార్మోగి కల్పవృక్ష దాటి సుబ్రావ్ గదికి చేరి మళ్ళా రామ్మూర్తి గొంతులోకి తిరిగొచ్చేసింది.

"వీళ్ళద్దరూ యిహమీద ఎలావేగుతారో ఏవిటో" అన్నాడు మనస్ఫూర్తిగా "అరిటికాయ బజ్జీ బాగా వేగింది సార్! వేడిగా పట్రమ్మంటారా" అన్నాడు సర్వర్. ❋